క్లుప్తంగా

పెద్ద ఆదిరాలలో బోనాల వేడుక

జడ్చర్ల టౌన్: మండలంలోని పెద్ద ఆదిరాల గ్రామంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో బోనాల ఉత్సవం వైభవంగా నిర్వహించారు. శ్రావణమాసం పురస్కరించుకుని గ్రామంలో మహిళలు బోనాలను అలంకరించి ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకుని మొక్కులు తీర్చుకున్నారు.

రేణుకా ఎల్లమ్మకు పూజలు



జడ్చర్ల టౌన్: పట్టణంలోని విద్యానగర్ కాలనీలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో శ్రావణమాసం తొలి మంగళవారం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి పంచామృతాభిషేకం, అలంకరణ చేసి నైవేద్యాలు సమర్పించారు. కొందరు భక్తులు వడి బియ్యం సమర్పించారు. కార్యక్రమంలో భక్తులు మంజు, రజిత, మంజుల, శ్రీనివాస్‌గౌడ్, వేణుగోపాల్‌గౌడ్, రాధాకృష్ణ పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా రాజాగణేష్

కోయిల్‌కొండ: మండల తహసీల్దార్‌గా రాజాగణేష్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు ఇక్కడ ఉన్న భరత్‌గౌడ్ బదిలీ కాగా ఆయన స్థానంలో ఇన్‌చార్జ్‌గా డిటీ మురళీ కొనసాగారు.

మందుల పంపిణీ



దేవరకద్ర: మండల కేంద్రంలోని పశువైద్యశాల వద్ద మంగళవారం గొర్రెల పెంపకందారులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. గొర్రెలు, మేకలకు వర్షాకాలంలో వివిధ రోగాలు సోకే ప్రమాదం ఉందని.. మందులు అందుబాటులో ఉంచాలని ఇటీవల ధర్నా చేయడంతో స్పందించిన జిల్లా అధికారులు ఈ మేరకు చర్యలు తీసుకున్నారు. పశువైద్యాధికారి జీషన్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

'సుప్రీం'తీర్పు మాదిగ అమరవీరులకు అంకితం



మహబూబ్‌నగర్ రూరల్: ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు తీర్పును మాదిగ అమరవీరులకు అంకితం చేస్తూ టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ఢిల్లీలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు సిరసనోళ్ల బాలరాజు, వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజు, గౌరవ అధ్యక్షుడు నర్సిములు, సత్యం, జంగయ్య, బాలరాజు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

స్టేషన్ మహబూబ్‌నగర్: మేరు కులస్తుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని కీర్తి రాజగోపాల్ అన్నారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న రాజగోపాల్ మంగళవారం జిల్లా కేంద్రానికి వచ్చారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్, దేవరకద్ర నియోజకవర్గాలకు చెందిన పలువురు ఆయనకు మద్దతు పలికారు. సీమ నరేందర్, శ్రీనివాసులు, రాజు పాల్గొన్నారు.

ఉత్సవాలకు ఆహ్వానం

జడ్చర్ల టౌన్: బాదేపల్లి పెద్దగుట్టపై నిర్వహిస్తున్న శ్రావణ మాస ఉత్సవాలకు రంగనాయక ఆలయ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆహ్వానాలు అందజేశారు. మున్సిపల్ కమీషనర్ ఎస్.రాజయ్య, అన్ని పాఠశాలల హెచ్‌ఎంలకు కమిటీ అధ్యక్షుడు కాల్వరాంరెడ్డి, సభ్యుడు విక్కి పత్రికలు అందజేశారు. శ్రావణమాసంలో ప్రతి శనివారం గుట్టపై అన్నదానం చేస్తున్నట్లు వివరించారు.

చేయూత

నవాబుపేట: విధి నిర్వహణలో ఉండి ఇటీవల మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో మృతి చెందిన కాంట్రాక్ట్ ఏఎన్‌ఎం కృష్ణవేణి కుటుంబానికి మండల వైద్య సిబ్బంది మంగళవారం చేయూతనందించింది. మండల వైద్యాధికారి నవీన్‌చంద్ర ఆధ్వర్యంలో రూ. 50 వేలు ఆమె కుమారుడు నవీన్‌కు అందించారు. అదేవిధంగా ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని కోరారు. డాక్టర్లు శ్రీజా, తేజశ్రీ, మండల సిబ్బంది శరభలింగం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

హక్కులు కాలరాస్తున్నారు

మహబూబ్‌నగర్ న్యూటౌన్: గద్దర్, జహీర్ అలీఖాన్‌ల ఆశయాలను సాధిద్దామని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కె.వై.రత్నం అన్నారు. మంగళవారం సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంస్మరణ సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పార్లమెంటు, అసెంబ్లీల్లో ఎలాంటి చర్చ లేకుండా చట్టాలు చేస్తున్నారని, హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. నాయకులు జె.చక్రవర్తి, బండారి లక్ష్మయ్య, మహ్మద్ హనీఫ్, బుచ్చారెడ్డి, శ్రీదేవి పాల్గొన్నారు.



నవాబుపేటలో..



జడ్చర్లలో నివాళి అర్పిస్తున్న బీసీసేన నాయకులు



మిడ్జిల్‌లో..

జయశంకర్ ఆశయాలు సాధిద్దాం



ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ విజయేందిర, సిబ్బంది తదితరులు

సాక్షినెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి ఘనంగా నిర్వహించారు. జయశంకర్ ఆశయాలను సాధిద్దామని ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పిలుపునిచ్చారు. ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

● తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని చాటి చెప్పిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కలెక్టర్ విజయేందిర అన్నారు. మంగళవారం ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకొని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ ప్రత్యేక రాష్ట్రం కోసం అహర్నిశలు పోరాడారని, ఆయన సేవలు మరువలేనివి అన్నారు. తొలి దశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి.. మలిదశ ఉద్యమానికి దిక్సూచిగా ఆయన నిలబడ్డారని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో ఆయన కృషి చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరు కృషిచేయాలన్నారు. ఆచార్య జయశంకర్ సేవలను నేటి తరానికి తెలియజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతిని నిర్వహిస్తుందని పేర్కొన్నారు.

● జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో జయశంకర్ జయంతి నిర్వహించారు. ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఏఆర్ సిబ్బంది, పరిపాలన విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

● స్థానిక పద్మావతికాలనీ లోని జయశంకర్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం లోనూ జయశంకర్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ డి.మహేశ్వర్‌రెడ్డి, ఆర్‌ఓ మహమ్మద్ ఖాజా, ఆర్‌ఐ ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

● జిల్లాకేంద్రంలో పండుగ సాయన్న సామాజిక సేవ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ ముదిరాజ్, మైత్రి యాదయ్య, తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌చందర్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక విద్యుత్ భవన్లో ఎస్ఈ వెంకట రమేష్, డీఈటీ చంద్రమౌళి, డీఈ మోహన కృష్ణ, ఎస్ఏఓ బీచుపల్లి, విజయ్‌ముదిరాజ్, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

● జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వరకాలనీలో ఉన్న జయశంకర్ విగ్రహానికి డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సిములు, వైస్ చైర్మన్ గణేష్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు శివరాజు, రవికిషన్‌రెడ్డి, గోపాల్‌యాదవ్, సాయిలు, ఇమ్రాన్, తదితరులు నివాళి అర్పించారు.

● పాలమూరు యూనివర్సిటీలో రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి, సూపరింటెండెంట్ రవీందర్, సూర్య, బలీక్ తదితరులు పాల్గొన్నారు.

● జడ్చర్లలో బీసీ సేన ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయాదవ్, ప్రకాష్‌చారి, నిరంజన్, నర్సింహులు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

● లక్ష్మీపల్లిలో రెడ్‌క్రాస్ సమన్వయ కర్త చంద్రశేఖర్, హెచ్‌ఎం శ్రీనివాస్, బాసిద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● నవాబుపేటలో పీఏసీఎస్ చైర్మన్ నర్సింహులు, మార్కెట్ మాజీ చైర్మన్ లక్ష్మయ్య, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

● గండేడ్‌లో పరిధిలో నిర్వహించిన ఆయా కార్యక్రమాల్లో డీపీఓ పద్మ, ఎంపీడీఓ దేవన్న, తహసీల్దార్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

● మిడ్జిల్‌లో తహసీల్దార్ రాజునాయక్, డీటీ హనీఫ్, ఆర్‌ఐ అంబిక, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

● రాజాపూర్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం శ్రీనివాసరావ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మీపల్లిలో..



పీయూలో..



జిల్లాకేంద్రంలో నివాళి అర్పిస్తున్న విద్యుత్ ఉద్యోగులు

కొనసాగిన స్వచ్ఛదనం- పచ్చదనం



భూత్పూర్‌లో మొక్క నాటుతున్న అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్

సాక్షినెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా మంగళవారం స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం కొనసాగింది.

● భూత్పూర్, అడ్డాకుల మండలాల్లో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ పాల్గొన్నారు. మొక్కలను నాటారు.

● జడ్చర్ల మండలంలోని పోలేపల్లిలో జెడ్పీసీఈఓ వెంకట్‌రెడ్డి, ఏపీడీ శ్రీపాద్‌లు పర్యటించారు.

● మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో 'స్వచ్ఛదనం.. పచ్చదనం'లో భాగంగా రెండోరోజు మంగళవారం పట్టణ పరిధిలోని 14 నీటి సంప్‌లు (జీఎల్ఎస్ఆర్), ఓవర్‌హెడ్ ట్యాంకు (ఈఎల్ఎస్ఆర్)లను మున్సిపల్ సిబ్బంది శుభ్రం చేశారు. మున్సిపల్ చైర్మన్ ఎ.ఆనంద్‌కుమార్‌గౌడ్, కౌన్సిలర్ తాటి గణేష్‌కుమార్, కమిషనర్ డి.మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● అడిషనల్ కలెక్టర్ మోహన్‌రావ్ మంగళవారం కేతిరెడ్డిపల్లి శివారులోని నర్సరీని పరిశీలించారు.

● నవాబుపేటలో ఎంపీడీఓ జయరాంనాయక్ , ఏపీఓ జ్యోతీ, మాజీ సర్పంచ్ యాదయ్య, బాల్‌రాజ్, మాధవులు, చెన్నయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



జడ్చర్లలో..



జిల్లా కేంద్రంలో ..

● గండేడ్ పరిధిలోని గ్రామాల్లో ఎంపీడీఓ దేవన్న తదితరులు పాల్గొన్నారు.

● మహమ్మదాబాద్ పరిధిలో జిల్లా పంచాయతీ అధికారి పండరీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



నవాబుపేట పరిధిలో..



రెడ్డిపల్లిలో ..

కాస్మోటిక్ చార్జీలు పెంచాలని ధర్నా



ధర్నాలో పాల్గొన్న నాయకులు, విద్యార్థులు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): కాలేజీ హాస్టల్ విద్యార్థులకు సంబంధించి కాస్మోటిక్ తదితర చార్జీలు పెంచాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మాణిక్యం రాజు డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట నాయకులు ధర్నా నిర్వహించారు. అంతకుముందు క్రిస్టియన్‌పల్లి నుంచి ర్యాలీ నిర్వహించారు. పదేళ్ల నుంచి చార్జీలు పెరగడం లేదన్నారు. హైస్కూల్ విద్యార్థులకు నెలకు రూ. 950, కాలేజీ విద్యార్థులకు రూ. 1500 తో మూడు పూటలా భోజనం పెట్టడం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. జిల్లాలోని 13 హాస్టళ్లో సర్వే చేస్తే అంతటా ఇలాంటి పరిస్థితే ఉందన్నారు. హన్వాడ, మిడ్జిల్ బాలికల హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ ఏఓ శంకర్‌కు అందజేశారు. కార్యదర్శి కురుమయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు భరత్, ప్రశాంత్, బాలరాజు మనోహర్ విద్యార్థులు పాల్గొన్నారు.

'తప్పుడు ఆధార్‌తో భూమి కాజేశారు'

నవాబుపేట: తప్పుడు ఆధార్ కార్డుతో తమ పేరున ఉన్న భూమిని ఇతరులు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని కొడంగల్‌కు చెందిన బాధితుడు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వివరాల్లోకి వెళ్తే.. కోడంగల్‌కు చెందిన పురుషోత్తం రావుకు సంబంధించి చౌడూర్‌లో 233/1 సర్వే నంబర్‌లో 5.05 ఎకరాల భూమి ఉంది. అయితే వారసత్వంగా తన తల్లి సుశీలాబాయి పేరుతో సదరు భూమి ఉంది. కానీ కొందరు తప్పుడు ఆధార్‌కార్డును సృష్టించి అధికారుల సాయంతో గత ఫిబ్రవరిలో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మరో వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేశారు. బాధితుడు మంగళవారం ఫిర్యాదు చేయగా కేసునమోదు చేసినట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

హాస్టల్ నుంచి విద్యార్థి అదృశ్యం

నవాబుపేట: కొత్తపల్లి గిరిజన వసతి గృహం నుంచి దామరగిద్ద మండలానికి చెందిన నితిన్ నాయక్ (15) అదృశ్యమయ్యాడు. అతడు ఇక్కడ పదోతరగతి చదువుతున్నాడు. కాగా వారం రోజుల క్రితం తనకు హాస్టల్ ఉండాలని అనిపించడం లేదని తల్లిదండ్రులకు ఫోన్‌లో సమాచారం ఇచ్చాడు. కాగా వారు వచ్చి నచ్చజెప్పి వెళ్లిపోయారు. కానీ సోమవారం హాస్టల్‌లో ఉన్న నితిన్ కనబటం లేదని సిబ్బంది తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. ఎంత వెతికినా లాభం లేకపోవటంతో మంగళవారం విద్యార్థి తండ్రి దేవేందర్ ఫిర్యాదు చేయగా కేసునమోదు చేసినట్లు ఎస్ఐ విక్రమ్ వివరించారు.

ఇసుక టిప్పర్ సీజ్

నవాబుపేట: కారుకొండ - కిష్టారం శివారులో నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ సీజ్ చేసినట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు. మంగళవారం కారుకొండ గేట్ సమీపంలో పోలీసులు వెంబడించి టిప్పర్‌ను స్వాధీనం చేసుకున్నారని వివరించారు. డ్రైవర్ పరారు కావటంతో వాహనాన్ని సీజ్ చేసి కేసునమోదు చేసినట్లు పేర్కొన్నారు.

బాదేపల్లిలో చోరీకి యత్నం

జడ్చర్ల: స్థానిక శ్రీరాంమందిర్ సమీపంలో సోమవారం అర్ధరాత్రి ఓ దొంగ హల్‌చల్ చేశాడు. తాళం వేసిన రెండు ఇళ్లల్లో దొంగతనానికి ప్రయత్నించాడు. కాగా ఎలాంటి విలువైన వస్తువులు లేకపోవడంతో ఏమీ తీసుకెళ్లలేదు. కాగా కాలనీలోని సీసీ కెమెరాల్లో దొంగ తచ్చాడుతున్న దృశ్యాలు స్థానిక సోషల్‌మీడియాల్లో వైరల్‌గా మారాయి. అయితే విషయంపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని సీఐ ఆదిరెడ్డి తెలిపారు. కాలనీల్లో పోలీస్ గస్తీని ముమ్మరం చేస్తున్నట్లు వివరించారు.

కర్రలతో దాడిచేసిన వ్యక్తులకు రిమాండ్

మహమ్మదాబాద్: డబ్బుల విషయంలో గొడవ పెట్టుకుని ఓ వ్యక్తిపై కర్రలతో దాడిచేసి గాయపర్చిన ఘటన మండలంలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. పెద్దతండాకు సోమవారం షేక్‌పల్లికి చెందిన కాట్రావత్ అనిల్ వెళ్లాడు. విస్లావత్ రాహుల్, సంతోష్‌లు డబ్బుల విషయంలో గొడవపడ్డారు. దీంతో పాతకక్షలు మనసులో పెట్టుకుని అనిల్‌పై కర్రలతో దాడి చేశారు. బలమైన గాయాలు కావడంతో అనిల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతడి తండ్రి గోపాల్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేశారు. మంగళవారం నిందితులను రిమాండుకు తరలించినట్లు మహమ్మదాబాద్ ఎస్ఐ శేఖర్‌రెడ్డి తెలిపారు.

రహదారిపై 'బురద' తొలగింపు

సాక్షి ఎఫెక్ట్..



కాటవరం శివారులో రహదారిపై ఏర్పడిన మట్టిని తొలగిస్తున్న హోటళ్ల నిర్వాహకులు

అడ్డాకుల: మండల పరిధిలో 44వ నంబర్ జాతీయ రహదారిపై చివరి వరుస కనిపించకుండా బురద ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న దానిపై గత నెల 18న సాక్షి దినపత్రికలో 'అంతా..బురదమయం' అనే శీర్షికన కథనం వెలువడింది. దీంతో ఎట్టకేలకు రహదారి నిర్వాహకులు దృష్టి సారించారు. ఎల్‌అండ్‌టీ పరిధిలో ఉన్న రహదారిపై పెట్రోల్ పంపులు, దాబా హోటళ్ల వద్ద వాహనాలు రోడ్డుపైకి ఎక్కేటప్పుడు బురద ఏర్పడుతోందని గుర్తించారు. ప్రాజెక్టు మేనేజర్ దీపా మాడియా, ఆపరేషన్స్ మేనేజర్ సంతోష్‌లు రహదారిపై ఎక్కడైతే బురద ఏర్పడి వరుస కనిపించకుడా పోతోందో అక్కడ సదరు హోటల్ లేదా బంకుల నిర్వాహకులే మట్టిని తొలగించేలా చేర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా మంగవారం అడ్డాకుల మండలం కాటవరం శివారులోని దాబాల ముందు మట్టిని తొలగించే పనులను రూట్ ఆఫీసర్ తేజ స్వరూప్ దగ్గరుండి పర్యవేక్షించారు. హోటళ్ల యాజమానులు తమ దాబాల ముందున్న మట్టిని తొలగించడానికి ముందుకు రాకుంటే అక్కడ వాహనాలు నిలుపకుండా రహదారి నిర్వాహకులు వేగనిరోధకాలను ఏర్పాటు చేస్తున్నారు. ఎట్టకేలకు రోడ్డుపై ఏర్పడిన మట్టిని తొలగిస్తుండటంతో ముఖ్యంగా ద్విచక్రవాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పేదలకు అండగా కాంగ్రెస్



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర: పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం దేవరకద్ర మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ మేరకు మాట్లాడారు. సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్‌రెడ్డి, దేవరకద్ర అధ్యక్షుడు అంజిల్‌రెడ్డి, కౌకుంట్ల అధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి, నాయకులు కిషన్‌రావు, కోనరాజశేఖర్, గోవర్ధన్‌రెడ్డి, రాంపాండు, ఫారూఖ్, రామాంజనేయులు, రాజేశ్వర్‌రెడ్డి, ఆంజనేయులు, నర్సింహారెడ్డి, జవహర్ తదితరులు పాల్గొన్నారు.

చెరువులను నింపుతాం

చిన్నచింతకుంట: చెరువులను నింపి రైతులకు సాగు నీరు అందిస్తామని ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం దమగ్నాపురం చెరువుకు నీటిని అందించే కాల్వను గ్రామస్తులతో కలిసి పరిశీలించారు.

'బియ్యంలో పురుగులు వస్తున్నాయి'



ప్రిన్సిపాల్‌తో మాట్లాడుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

రాజాపూర్(బాలానగర్): బాలానగర్ మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాలలో తమ పిల్లలకు వడ్డించేందుకు వస్తున్న బియ్యంలో లక్క పురుగులు వస్తున్నాయంటూ తల్లిదండ్రులు మంగళవారం ఉపాధ్యాయులు, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న వారు బియ్యాన్ని పరిశీలించారు. లక్క పురుగులు ఉండటంతో తమ పిల్లలకు ఇలాంటి భోజనమే వడ్డిస్తారా అంటూ ప్రశ్నించారు. పిల్లలు ఫిర్యాదు చేస్తే కళ్లు మూసుకుని తినాలని వ్యంగ్యంగా మాట్లాడడం సరికాదన్నారు. కాగా లక్క పురుగు వచ్చిన మాట వాస్తవమే కానీ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అట్టి బియ్యం బస్తాలను తిప్పి పంపించామని ప్రిన్సిపాల్ సౌమ్య వివరించారు. ప్రతిరోజు బియ్యాన్ని శుభ్రం చేయించిన తర్వాతనే వంటలు చేయిస్తున్నామని.. ఇక ముందు సమస్య రాకుండా చూస్తామనడంతో తల్లిదండ్రులు వెళ్లిపోయారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



నవాబుపేటలో చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

నవాబుపేట: పదేళ్లలో నియోజకవర్గంలో జరగని అభివృద్ధిని కేవలం 8 నెలల్లో చేసి చూపిస్తున్నట్లు ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో పాల్గొని మాట్లాడారు. వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి నియోజకవర్గంలోని అన్ని గిరిజన తండాలకు బీటీ రోడ్లు పూర్తి చేస్తామన్నారు. పర్వతాపూర్ మైసమ్మకు సొంత ఖర్చుతో రూ.కోటి విలువైన ఆభరణాలు సమర్పించనున్నట్లు వివరించారు. కొల్లూర్ మండలం కోసం సీఎం రేవంత్‌రెడ్డికి వివరించానని తెలిపారు. త్వరలోనే ఆకాంక్ష నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కొల్లూర్‌కు 111 కేవీ సబ్‌స్టేషన్ మంజూరు చేయిస్తున్నట్లు ఆయన వివరించారు. అనంతరం ఆయన మండల కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. తహసీల్దార్ నాన్యనాయక్, ఎంపీడీఓ జయరాం నాయక్, బంగ్లరవి, నర్సింహాచారీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులో గుండెపోటుతో వృద్ధురాలు మృతి

మిడ్జిల్: బోయిన్‌పల్లి స్టేజీ వద్ద ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న వృద్ధురాలు పి. చంద్రమ్మ (62) గుండెపోటుతో మృతిచెందారు. ఊర్కొండ పరిధిలో తిమ్మన్నపల్లికి చెందిన చంద్రమ్మ రేవల్లి స్టేజీ వద్ద జడ్చర్లలో బంధువుల ఇంటికి వెళ్లేందుకు బస్సు ఎక్కింది. ఐదు నిమిషాలకు గుండెపోటు రావడంతో తోటి ప్రయాణికులు గమనించి ప్రథమ చికిత్స అందజేసేందుకు ప్రయత్నించగా.. ఆలోపే మృతిచెందింది. కాగా ఆమె దగ్గర ఉన్న ఫోన్‌తో కుటుంబ సభ్యులకు సమాచారం తెలిపారు. కుమారుడు సంజీవ వచ్చి ఆమె మృతదేహాన్ని ఆటోలో గ్రామానికి తీసుకెళ్లారు.

ముర్రుపాలు అమృతధారలు



మహమ్మదాబాద్: పుట్టిన ప్రతి బిడ్డకు ముర్రుపాలు అమృతధారలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాధిక, గీత తెలిపారు. తల్లిపాలవారోత్సవాల్లో భాగంగా మంగళవారం గాధిర్యాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యదర్శి హాజీ, అంగన్‌వాడీ టీచర్లు సవిత, అంజమ్మ పాల్గొన్నారు.

రోడ్డుపై వరినాట్లు వేసి నిరసన



మిడ్జిల్‌లో రోడ్డుపై నాట్లు వేస్తున్న నాయకులు

మిడ్జిల్: మండల కేంద్రంలో అంతర్గత రహదారులు ఎక్కడికక్కడా గుంతలుగా మారాయి. వాన నీరు నిలిచి బురదమయం అవుతున్నాయి. దీంతో మంగళవారం బీజేపీ నాయకులు రోడ్డుపైన వరినాట్లు వేసి నిరసన తెలిపారు. అధికారులు స్పందించి గుంతలను పూడ్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి రాజేశ్వర్, నాయకులు జంగిలయ్య, బాలు, అరవింద్, అంజి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పుట్టపల్లిలో ..

దేవరకద్ర రూరల్: తమ గ్రామం నుంచి వెళ్లే రోడ్డును బాగుచేయాలంటూ మంగళవారం పుట్టపల్లి వాసులు రోడ్డుపైకి వచ్చి నిరసన వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించాలని అధికారులను ఎన్నిసార్లు కోరినా.. రైల్వే శాఖ పరిధిలోకి వస్తుందని పట్టించుకోవడం లేదని వాపోయారు. ఇప్పటికైనా సమస్య పరిష్కరించాలని కోరారు.



నిరసన తెలుపుతున్న పుట్టపల్లి గ్రామస్తులు



గుంతలమయంగా పుట్టపల్లి రహదారి